నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

శనివారం 16 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 16, 2023
SANGAREDDY


# పత్తి కొనుగోళ్ల జోరు



గజ్వేల్ మార్కెట్ యార్డులో విక్రయానికి వచ్చిన పత్తిని పరిశీలిస్తున్న ఏఎంసీ కార్యదర్శి జాన్‌వెస్లీ

## తెల్లబంగారంతో నిండిపోయిన గజ్వేల్ ఏఎంసీ

- ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ రూ.7,020
- గతేడాది కంటే రెట్టింపు పత్తి విక్రయాలు
- గజ్వేల్, ములుగు డివిజన్లలో 50,028 ఎకరాల్లో పత్తిసాగు
- గతేడాది గజ్వేల్ మార్కెట్‌లో లక్షా 50వేల క్వింటాళ్ల పత్తి సేకరణ
- ఈ ఏడాది 3,50,196 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం
- సీసీఐ కొనుగోలు కేంద్రాలతో గజ్వేల్ ఏఎంసీకి పెరుగుతున్న ఆదాయం

**పత్తి కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి.** దళారులబారిన పడి పత్తి రైతులు మోసపోకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సేకరిస్తున్నారు. గత సంవత్సరం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దీంతో రైతులు ప్రైవేట్‌గా విక్రయించారు. ఈ ఏడాది ప్రభుత్వం క్వింటాల్ పత్తికి రూ.7,020 మద్దతు ధర నిర్ణయించగా సీసీఐ కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. గతేడాది మొత్తం గజ్వేల్ మార్కెట్ యార్డు, జిన్నింగ్ మిల్లులో కలిసి లక్షా 50 వేల క్వింటాళ్లకు పైగా పత్తి విక్రయాలు జరిగాయి. ఈ సంవత్సరం గజ్వేల్, ములుగు డివిజన్లలో మొత్తం 50,028 ఎకరాల్లో పత్తి సాగు కాగా 3,50,196 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు.

- గజ్వేల్ అర్బన్, డిసెంబర్ 15

మధ్యపేజీల్లో..



గజ్వేల్ మండలం లింగరాజుపల్లిలో సాగవుతున్న పత్తిపంట




మెదక్ రూరల్: దివ్యాంగుల ర్యాలీజెండా ఊపి ప్రారంభించిన మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి బ్రహ్మాజీ

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

- వికలాంగత్వాన్ని జయించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు
- ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం
- వివిధ క్రీడా పోటీలు.. విజేతలకు బహుమతులు ప్రదానం

మధ్యపేజీల్లో..



చిన్నకోడూరు మండలం రాముని‌పట్లలో ఘటనా స్థలంలో వివరాలు సేకరిస్తున్న పోలీస్ అధికారులు

- సిద్దిపేట కలెక్టర్ గన్‌మన్ ఆత్మహత్య
- భార్యాపిల్లలను గన్‌తో కాల్చి తానూ కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్న నరేశ్
- చిన్నకోడూరు మండలం రామునిపట్లలో విషాద ఛాయలు
- ఆత్మహత్యకు ఆర్థిక ఇబ్బందులే కారణమని ప్రాథమికంగా నిర్ధారణ
- పూర్తిస్థాయిలో విచారణ చేసి వివరాలు వెల్లడిస్తాం.. సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత

6

# కుటుంబాన్ని కబళించిన ఆర్థిక ఇబ్బందులు

ఆర్థిక ఇబ్బందులు కుటుంబాన్ని కబళించాయి. ఈ విషాద ఘటన సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం రామునిపట్లలో చోటుచేసుకుంది. సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ వద్ద (పీఎస్‌వో) గన్‌మన్‌గా పనిచేస్తున్న 2013 బ్యాచ్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ (పీసీ నెం.2735) ఆకుల నరేశ్ ఇంతటి దారుణానికి ఒడిగట్టాడు. శుక్రవారం ఉదయం విధుల నుంచి నేరుగా తన స్వగ్రామంలోని ఇంటికి వచ్చి భార్య చైతన్య(30), కుమారుడు రేవంత్(6), కుమార్తె రిషిత(5)ను తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చి అనంతరం తానూ కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత, ఇతర పోలీస్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక సమస్యలే ఆత్మహత్యకు కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. పూర్తి విచారణ చేసి వివరాలు వెల్లడిస్తామన్నారు.

- సిద్దిపేట, డిసెంబర్15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ చిన్నకోడూరు/ సిద్దిపేట అర్బన్



చిన్నకోడూరు మండలం రామునిపట్లలో ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సిద్దిపేట సీపీ శ్వేత

# చట్టానికి లోబడి ఉన్నవారితో ఫ్రెండ్లీగా ఉంటాం



రౌడీషీటర్ల మేళాలో మాట్లాడుతున్న ఎస్పీ చెన్నూరి రూపేశ్

8

- సంఘవిద్రోహ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు
- సత్ప్రవర్తనతో ఉంటే హిస్టరీ షీట్లను తొలిగిస్తాం
- పుట్టుకతో ఎవరూ నేరస్తులు కాదు.. రౌడీషీటర్ల మేళాలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేశ్